# Namaste Telangana

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షకు 74% హాజరు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పశుసంవర్ధకశాఖలో ని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఆదివారం నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 276 ఖాళీలకు 419 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పార్వతీ సుబ్రమణియన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల రెండవ పేపర్ పరీక్షలకు 74% హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు.